బరువు బ్రతుకులు

'కేసరి'

మళ్లా ఒకమారు ముందున్న అద్దాన్ని పమిటకొంగుతో తుడిచి విశాలమ్మ తనముఖాన్నందులో చూచుకుంది. జుట్టులో వెండితీగల్లా మెరుస్తూన్న నాలుగైదు వెంట్రుకలు కన్పించాయి. నీరసంగా నవ్వుకుంది, పళ్లు విరిగిన దువ్వెనతో వెంట్రుకల్ని సర్దుకుంటూ! కండ్లక్రింద నల్లనినీడలు, ముఖాన అప్పుడప్పుడే కన్పిస్తూన్న ముడుతలూ, తన నిస్సారమైపోయిన్న బ్రతుకుకు నిదర్శనలుగా కనిపిస్తున్నాయి..

...ఆ తొలిరోజుల ఉత్సాహం, ముద్దులూ ముచ్చటలూ, అన్నీ కలలలోని అనుభవాల్లాగా తోచినాయి. ఈనాడు ఈ సంసారశకటం లాగడానికి భారమైన రాళ్లబండిగా తయారైంది...తనది, 'ఆయనది' అర్థం లేని నిస్సారమైన బరువు బ్రతుకులు... జీవితం, నిస్పృహతో, నిట్టూర్పులతో, నిరాశతో నిండిపోయింది. జీవించడం ఒక ధర్మం, కుటుంబాన్ని నిలబెట్టడం ఒకవిధి అయిపోయింది ... సంసారనాటకం సాగుతూనేవుంది. తనూ, ఆయనా తమతమ పాత్రలను పోషిస్తూనే వున్నారు, యెటువంటిలోపమూ రాకుండా! ... కానీ ఆ పాత్రలలో జీవం లేదు - అలవాటును తీర్చుకోడంలోని సంతృప్తిమాత్రమే మిగిలిందందులో...

...ఆ కాలంలో అపురూపంగా తాను స్కూలుఫైనలుదాకా చదువుకుంది. క్రొత్తల్లో, తాను తీరికసమయాల్లో చదువుకోడానికని తెలుగుపత్రిక తెప్పించేవాడాయన. ఈనాడూ వస్తూనేవుందది రోజూ, ...సుశీకోసం! ...తనకు పత్రికలు చదవడం ఒకటా?....

సుశీ చిన్నప్పుడంటూండేది, 'నీగొంతు బలేగా వుంటుందమ్మా'ని. సుశీ యిప్పుడు సంగీతం నేర్చుకుంటూంది ... వీణ నేర్చుకోవాలని యెంత సంబరపడ్తూంది?...కాని యీ దురదృష్టవంతులయింటపుట్టింది!........ తానూ సంగీతసాధన చేసింది పసితనంలో! ...కానీ తాను గొంతెత్తిపాడి యెన్నియుగాలైంది? పాటలొకటి కొరవ, బ్రతుకే యెడతెగని విషాదగీతంగా తయారైనపిమ్మట!...

ఆరోజు...సుశీ థర్డుఫారంపాసైందని తెలీగానే చదువుకున్నత్తే అనింది, "ఏమమ్మా, సుశీ! నే చదువుకొని యేం వెలగబెడ్తున్నా చెప్పు! ఆడదాని చదువంతా వంటయింటి పొగలోకలిసిపోవలసిందేగా?"అని. 'ఆయన' కూడా వున్నారు వింటూనే. కానీ డిప్లమాటిక్ గా పలుకూపులుకూ లేకుండావున్నారు. అబ్బాయి - విన్నట్లుంది నేనన్న మాటలు - గదిలోంచి వచ్చి "ఐతేమ్మా! నేనూ చదువు మానుకుంటాను, ఎంత కాలేజీచదువులు చదివినా గుమాస్తా పనికేగా" అని తలవంచుకున్న నాన్నతట్టు చురుగ్గా చూచాడు.... ఏవిధంగానో, తనవల్ల, ఆయన పట్టుదలవల్లా కానున్నా, అబ్బాయి గట్టి పట్టుదలవల్లైనా, అమ్మాయికూడా ఎస్. ఎస్. ఎల్. సి. గట్టెక్కింది. అంతకు పిమ్మట వాడు

ఆంధ్ర ఏజెంట్లు: మెసర్సు పి ఆర్ ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

★ బరువు బ్రతుకులు ★

యెదిరించాడు బెదిరించాడు కానీ అమ్మాయి చదువు అంతటితో నిలిచిపోయింది. ఇప్పటికీ వాడు వీలు చిక్కినప్పుడల్లా దెప్పిపొడుస్తుంటాడు బల్లేల్లాంటి మాటల్తో! కాని యిద్దర్నీ కాలేజీలో చేర్పి నెగ్గడం అంటే మాటలా? అబ్బాయి జీతాలు కట్టడానికే తల ప్రాణం తోక కొస్తూందాయె!”

కానీ సుశీ మాత్రం యెంతగానో కించపడుతుంది, తనతోటి వాండ్లందరూ కాలేజీల్లో చేరి చదువుతూంటే, తానింట్లో గోళ్లు గిల్లుకుంటూన్నానే అని. అంగులోనూ ఎస్సెస్సెల్సీలో అంత మంచిమార్కులొచ్చాయి! ...ఏంచేస్తాం?......అమ్మాయిని నిజంగా అన్యాయమే చేస్తున్నాం...... ఇటు,

ప్రవేశం ఉచితం!

రు. 25,002 లను గెలువండి

మొదటి బహుమతి
రు. 20,001లు*
రెండవ బహుమతి
రు. 5,001లు

* మొదటి బహుమతిని గెలుపొందిన వారు ఒకరుగాని లేక అందరూ కలిసి గాని అదనపు రు. 20,001లను బిడ్డల ఆస్పత్రికిగాని లేక వార్డుకుగాని యిచ్చే హక్కునుగూడ గలిగియుంటారు.

మరియు ఇంకొక రు. 20,001 లు ధర్మార్థం యివ్వబడును!

గొప్ప డాల్డా క్విజ్‌లో

ముగింపు తేదీ:
30వ సెప్టెంబర్ 1955

మీరు చేయవలసిందల్లా

ఒక ఎంట్రీఫారమ్‌ను మీ డాల్డా వ్యాపారివద్ద తీసుకొని అందులోనున్న సులువైన 18 వాక్యములను పూర్తి చేయండి. మీ జవాబులు ఒక ప్రత్యేక తీర్పరి సంఘము చేత నిర్ణయించబడిన వాటితో ఏకీభవించిన యెడల, మీరొక బహుమతిని గెలుపొందెదరు. ప్రవేశ రుసుము లేదు— 5 పౌనుల డాల్డా గుర్తుగల వనస్పతి డబ్బాయొక్క పై మూతను మాత్రము ప్రతి ఎంట్రీతోను పంపండి. ఒక 10 పౌనుల డబ్బాయొక్క పై మూత మీకు రెండు ఎంట్రీలకు అర్హతను గలిగించును.

ముఖ్య విషయం
ప్రతి ఎంట్రీయున్ను సీలు చెదరకుండావున్న డాల్డా డబ్బాయొక్క పూర్తియైన పై మూత చేర్చి పంపబడినదా యని దృఢపర్చుకోండి.

బొంబాయి, సౌరాష్ట్ర, హైదరాబాద్ మరియు మైసూరు రాష్ట్రములందు నివసించువారు తప్ప తదితరులందరూ పాల్గొనవచ్చును.

మీ డాల్డా వ్యాపారివద్ద ఒక ఎంట్రీ ఫారమ్‌ను తీసుకోండి

HVM. 250-X52 TL

యీడున పెండ్లైనా చేసేస్తే అదోరకం లేదా పై చదువులకన్నా పంపాల్సింది - రెంటికీ నోచుకోలేక దాని వయసు వలా అడవికాచిన వెన్నెల చేస్తూన్నాం......

ఆపిల్ల అడిగిన నిటింగు వస్తువులన్నా తీసియ్యరాయన! ప్రతిరోజూ అడిగడిగి, ఆపిల్ల అలకలు సాగించడమే!...తలవూపడం తప్ప చెప్పినపని చేయడాయె.....వారం రోజులుగా చంటిబిడ్డకు హార్లిక్సు నిండుకుందని ప్రతిరోజూ జ్ఞాపకం చేయడమే కానీ హార్లిక్స్‌మో యింటికి రాకపోయె! ఈరోజైనా తెస్తేగాని పిల్లవాడు బ్రతకనిచ్చేట్టు లేడు!

వెంటనే మధు జ్ఞాపకంవచ్చాడు. చాలా సేపట్నుంచీ వాడి అలికిడే లేదు... లోట్రు బాయితో వాకిట్లోకి వచ్చి 'మధూ' అంటూ పిలవబోయింది. కానీ యింతలో మధు కనిపించాడు - సగంకటి వదిలిన కాంపౌండు గోడనెక్కి, ప్రక్కింటి యింజనీరుగారబ్బాయి టాయ్ మోటారు త్రొక్కుతూంటే రెప్పార్పకుండా చూస్తూన్నాడు ...టాయ్‌మోటారు నిజంగానే యెంతో ముచ్చటవేస్తూంది. స్టీరింగ్ వీల్, హార్న్, హెడ్ లైట్లు, అన్నీ నిజమైనకారుకున్నట్లే వున్నాయి ... మెల్లగా అడుగుల్లో అడుగులు వేసుకుంటూ తానుకూడా మధు వెనక్కుపోయి నిలుచుకుంది. తన అలికిడి కూడా మధు చెవిలో పడినట్టు లేదు. పాపం, ఆ పసిహృదయం, ఆ టాయ్ కారును ఎంతగా కోరుతూంనో మరి! ...తన అసమర్థతకు, దారిద్ర్యానికి ఆ తల్లిహృదయం తల్లడిలింది. ముప్పయ్యో, నలభయ్యో పెట్టి ఆ కారు కొనగలగడం యీ జన్మలో సాధ్యం కాదు. ఆ పసికందు అమాయకపు తొలికోర్కెలు గుండెల్లో అణగారిపోవలసిందే! ... ఈ వయసులోనే వాడికి నిరాశ, చితికిన కోరికలూ నిత్యానుభవాలు కావలసిందే!...ఆ తల్లిహృదయంలో వేయియీటెలు పొడుచుకున్నట్లై కన్నీటి కెరటాలు పొరలినాయి...

'అమ్మా' అంటూ ఉత్సాహంతో మధు వెనక్కుతిరిగి అమ్మ ముఖంతట్టు చూచాడు. కన్నీటిబొట్లు తనముఖంమీద వేడిగా రాలినాయి...మధు ముఖం చిన్నబుచ్చుకొని, పైకుబుకుతూన్న నిట్టూర్పును దిగమ్రింగాడు. విశాలమ్మ మధువును పొదివియెత్తుకొని కుములుతూన్న గుండెలకు హత్తుకుంది, కన్నీటిని తుడుచుకుంటూ!...

* * *

ఆఫీసునుంచి వచ్చి, స్నానంచేసి, మళ్ళా యీడ తెగని ఆ కాగితాలు ముందరేసుకొని కూర్చున్నారాయన. వంటపని కాస్తా తెముల్చుకొని, విశాలమ్మ తానుకూడా వసారాలో చతికిలబడింది. టేబిల్ లైట్ నీడలో 'ఆయన' ముఖం కన్పిస్తూంది...విశాలమ్మ మళ్ళా ఆలోచనాప్రపంచంలో పడింది....

ఇరవై సంవత్సరాలకు పూర్వం, తాను తొలిసారిగా చూచిన మూర్తియేనా యీయన!...ఆ రోజుల్లో వుండిన చిలిపితనం, చురుకుదనం యేమైనా యిప్పుడు?... కాలం, జీవితంలోని వడిదుడుకులు, మనిషిలో / ఎన్నిమార్పులు తెస్తాయి!...

ఆ కాలంలో, ఆయన తనకు కావలసిన వాండ్లూ, తలిదండ్రులూ, యెంత వారించినా కాదని, తన్ను కట్నంలేకుండానే వివాహం చేసికొన్నారు. ఆ రోజుల్లో ఆయన ఆదర్శాల మహోన్నత శిఖరాలను తా నందుకోలేకపోయేది, ఆయన భావ వైశాల్యాన్ని వూహింపలేక ఆశ్చర్యపడేది...

కానీ యిప్పుడో ఆయన తన ఆదర్శాల కోసం పోరాడేందుకు తీరికేది?, దినం గడవడమే ఒక మహా సమస్యగా తయారైన పిమ్మట!.

అప్పుడాయనకు కవిత్వపు పిచ్చికూడా వుండేది...కథలూ, గేయాలూ పత్రికలకు పంపిస్తూండేవారు...అవి పత్రికల్లో ప్రకటించగానే, తనకు తీసికొచ్చి చూపిస్తూ యెంతగా మురుసుకొనేవారు!... ఆయన స్నేహితులాయన్ను పొగుడుతుండేటప్పుడూ, అభినందనలేఖలు వ్రాసినపుడు తానెంత ఉప్పొంగిపోయేది?... తన స్నేహితురాండ్రంతా కూడా తన్ను వూరించేవాళ్లు - "నిక్కమే, విశాలం!... కవిని, రచయితను కొంగులో కట్టేసుకున్నావ్! ప్రతికథలో, ప్రతిగేయంలోనూ నీవే సాక్షాత్కరిస్తూంటావు" అని.

కానీ జీవితంలోని కర్కశ సత్యాలు, ఆయనలోని కవిత్వాన్ని చంపేసినాయ్. ఆయన మనసు మొద్దుబారిపోయింది. ఆయన వూహాల రెక్కలు రాలిపోయినాయి. నిత్య జీవితంలోని నిర్జీవమైన కార్యక్రమం ఆయనలోని దృష్టిని పరిమితం చేసింది. ఉత్సాహాన్ని ఆర్పేసింది. తనలాగే ఆయనకూడా గడియారంలా దినాలు గడుపుతున్నారు.

ఈమధ్య ఆయనముఖాన చిరునవ్వు చూచి యెన్నిరోజులైంది?... తానైనా ఆయన్తో సంతోషంగా మాటలాడ్డానికైనా వోపికుంటేగా?... ఎపుడన్నా మాట్లాడాల్సివచ్చినా—

'ఏమండీ! — అబ్బాయికి కాలేజీఫీజు కట్టాలటగా?'

"అమ్మాయి సంగీతంమాష్టారు నెలజీతం యిస్తారా?" ఇలాంటిమాటలే....

మొన్న ఆయన స్నేహితుడు, అబ్బాయి, యింగ్లీషులెక్చరరట, యింటికొచ్చి, ఆయన్తో మాట్లాడ్తూ "ఏ మోయ్! మూర్తీ, మీ అబ్బాయి నీకు తగ్గవాడనిపించుకుంటున్నాడోయ్! మొన్న యింగ్లీషు డిబేటులో మీవాడిదే మొదటిచేయి. వాడి వాగ్ధాటి, వాడిభావాలూ వింటూంటే వెంటనే నీవు జ్ఞాపకంవచ్చావంటే నమ్ము!... గేయాలూ అవికూడా వ్రాస్తాడటగా! ఏం చక్కని గొంతురా వాడికి, నిన్న తెలుగుసమితిలో పాడ్తూంటే, ఆడియన్సంతా చెవులు రిక్కించుకున్నారు ... మొత్తానికి మీరు అదృష్టవంతులోయ్....!" అన్నపుడు ఆయన మొగమింత చేసుకొని వుప్పొంగిపోయారు.... ఈ చీకటిబ్రతుకుల్లో ఆ పిల్లలే వెలుగు దీపాలు!...

సరే యిక అమ్మాయివిషయం తలుచుకుంటేనే గుండె బావురుతుంటుంది. ఈడుకొచ్చినపిల్లను యెంతకాలమని యింట్లో వుంచుకుంటాము?... అట్లని వేలకువేలు కట్నాలెక్కడ కుమ్మరించగలం?... ఆయ



134

★ బరువు బ్రతుకులు ★

నతో అమ్మాయి పెండ్లివిషయం ప్రస్తావించడానికైనా భయంగావుందాయె!... మొన్న యెవరో ఆయన్తో మాటవరసకంటే "డబ్బుకు అమ్ముడుపోయే ఆత్మగౌరవహీనుడికి నా సుశీ నివ్వలేను! సుశీ అవివాహితగానైనా వుండడమే యెంతో మేలు, మొగుణ్ణి కొని తెచ్చుకునేకంటే!" అన్నారు ... ఇంతకీ ఆపిల్ల నొక యింటిదాన్నిగా యెప్పుడు చేయగలుతామో మరి!

ఇంతలోనే నిదురబోతూండిన పసివాడు లేచి కూనిరాగాలుతీయడం మొదలెట్టాడు. మధుకూడా ఆకలని మారాం ప్రారంభించాడు. చంటివాడికి ఆవుపాలు త్రాగించి, మధుకు అన్నంపెట్టి విశాలమ్మ మళ్ళా వసారా చేరింది - అబ్బాయీ, సుశీలల కోసం యెదురుచూస్తూ.

మధు ఏదో బొమ్మలపుస్తకం పేజీలు తిరగవేస్తూవున్న వాడల్లావదిలేసి విశాలమ్మ ఒడిలోకి చేరి గారాబాలుపడుతూ, "అమ్మోయ్!..మరి ...నాకో మోటారుకారొద్దు లేమ్మా..... మరి నీవు సాయిత్రం యేడిచావుగా! నీవేడిస్తే అది నాకొద్దు లేమ్మా!..." అన్నాడు ముద్దుమాటల్తో. విశాలమ్మ హృదయం ఒక తీయని బాధతో నిండిపోయింది. ఆమె కన్నులు - ఆనందబాష్పాలతోనో, దుఃఖాశ్రువులతోనో నిండిపోయినాయి. మధుని దరితీసికొని "నా బుజ్జితండ్రి! నా బంగారు మధు! ఆ మోటారు నీకు తప్పక తీసిస్తా..." అంటూ లేబుగ్గలను మరిమరీ ముద్దులాడింది...ఆయన పేనా కింద పెట్టేసి తమవైపే చూస్తూండడం గమనించింది విశాలమ్మ. ఆయన కంటి కొలకుల్లో ఆణిముత్యాల్లా కన్నీటిబొట్లు మెరుస్తూండడం కూడా చూచింది. బరువుగా నిట్టూర్చి తలవంచుకొని వ్రాసికోడం ప్రారంభించాడాయన మళ్లా!

సుశీ సంగీతపాఠశాలనుండి వచ్చింది. రావడం రావడం అమ్మ ప్రక్కన చేరి - "అమ్మోయ్.....రేపట్నించి సంగీతం స్కూలుకు నేను పోనే" అంది. విశాలమ్మా, ఆయన యిద్దరూ ఆశ్చర్యపడ్డారు - యేం జరిగిందో తెలీక!

"ఏమిటి చిట్టీ! ఆవిడ జీతం గీతం అడిగిందేమిటి...అయినా యింకా మొదటి తారీఖైనా రాలేదుగా?...ఎందుకు పోనమ్మా అక్కడికి...?" అడిగింది విశాలమ్మ.

"అది కాదేమ్మా! మరి నీకేమో బాగా సంగీతం వచ్చుగా...నీదగ్గరే నేర్చుకుంటా లేవే రోజూ! నెల నెలా ఆవిడకెందుకు పది రూపాయలు!" అంది సుశీ.

విశాలమ్మ మొగం వెల వెల బోయింది. ఆయన మొగం సంతోషంతో జేవురించడం గమనించి, తెచ్చిపెట్టుకున్న వుత్సాహంతో

"సరేలే తల్లీ! నాచదువు సంగీతం - మరెందుకూ వుపయోగించలా, నీకైనా పనికి రానీ! ... నెలకు పదిరూపాయలా మెకిచ్చుకోలేక సతిమతమౌతున్నాం!" అంది.

"శబాష్ విశాలం!" అన్నాడాయన జారిపోతూన్న చత్వారపు అద్దాలను సర్దుకుంటూ!

అబ్బాయొచ్చాడు! ఎంతసేపైందో కానీ, వాకిట్లోనే నిల్చొని లోపల జరుగుతూన్న జీవితనాటకాన్ని పరికిస్తూన్నాడు గామాల్ను. ఇంతసేపైందేమిటి చెప్మా, యింటికి రావడానికి అనుకుంది విశాలమ్మ!

ఇంతలో చరచరా వచ్చి ఒక హార్లిక్స్ సీసా, ఒక పూలువుంట, ప్లాస్టిక్ నిట్టింగు సూదులు, ఒక క్రొత్తడిజైన్ల పుస్తకం, ఒక రబ్బరు దువ్వెనా, తన ప్రక్కనే పెట్టి కిక్కురు మనకుండా తన గదిలో కెళ్లాడు. విశాలమ్మకు ఆశ్చర్యంతో నోట మాట రాలేదు. సుశీ సంతోషానికి పగ్గాల్లేవు. "అన్నోయ్", "అన్నోయ్" అంటూ వాడివెంట పరిగెత్తింది...విశాలమ్మ ఆయన తట్టు చూచింది. ఆయనకూడా తెరుచుకున్న నోరు మూయకుండా చూస్తున్నాడు......

ఆయన, అబ్బాయీ, సుశీ మాట్లాడకుండా భోంచేస్తూన్నారు. సుశీమాత్రం క్షణానికొకసారి అన్నయ్యమొగం తట్టు చూస్తూంది, మెరుస్తూన్న చూపుల్తో!... విశాల చారు వడ్డిస్తూ పట్టలేక అడిగింది. "అబ్బాయీ! అవన్నీ పట్టుకొచ్చావు - డబ్బెక్కడిదోయ్?" అని.

సుశీ యిక వూరుకోలేక "అమ్మోయ్! అన్నయ్యట - నాన్న మొన్న బస్సు సీజన్ టిక్కట్టు కొనుక్కోడానికని యివ్వాలా పదిరూపాయలు - దాన్ని ఖర్చు పెట్టకుండా యివి కొన్నాట్టమ్మా!" అంది. విశాలమ్మ మనసు దేవినట్లుంది బాధతో - అంటే

అబ్బాయి యిక నెలరోజులు, దినానికి నాలుగుమైళ్ళు కాలేజీకి నడవాలన్నమాట! విశాలమ్మ కండ్లు కన్నీటితో బూజాలు కమ్మాయి. ఖాళీ కంచంలో టప్పు టప్పుమని నీటిబొట్లు పడ్డంతో అబ్బాయి ముఖం పైకెత్తి అమ్మ మొగంలోకి చూచాడు ప్రశ్నార్థకంగా! ఒకప్రక్క సంతోషం, ఒకప్రక్క దుఃఖం వుక్కిరిబిక్కిరి చేస్తూంటే విశాలం వెకిలిగా నవ్వగలిగిందంతే, చేసేదింకేం లేక!

ఆ రాత్రే - ఆయనకు ఆకులు మడిచిపెడ్తూంటే అన్నాడాయన - "విశాలం! మనవి నిజంగా బరువు బ్రతుకులు! కాని ఆ బరువు మోయడంలో యెంత బాధవుందో, అంతఆనందంకూడా వుంది!... మనవుడు జీవితమార్గంలో ఎన్నోమార్లు జారిపడుతూనే వుంటాడు...కానీ ప్రతిసారీ, ఏదోఒకఆశ, ఏదో ఒకలక్ష్యం, ఊతకఱ్ఱగా ఆదుకుంటూంటుంది ... జీవితమంటే మన కప్పుడుండిన రంగురంగుల కలలన్ని యిపుడు చెరిగిపోయినమాట నిజం! ... జీవితం అతి వాస్తవికం మనకు! ... నేలవిడిచి సాము చేయడంకాదు బ్రతకడం అంటే నన్న విషయం కండ్లకు కట్టిందిపుడిపుడు. జీవితానికి కావలసింది నదికి కొండలమీదినుండి క్రిందికిదూకేటపుడుండే వురుకు మాత్రమే కాదు, విశాలమైన మైదానంలో ప్రవహించేటపుడుండే తొణుకూ బెణుకూ లేని లోతు కూడా కావలసిందే! ... ఈరోజు చూచావుగా, మధూ, చిట్టీ, అబ్బాయీ - వీళ్ల హృదయాల్లోని వూహాలలోతులు! - మానవత్వపువిలువలు, జీవితసత్యాలు వాళ్ళకిప్పట్నించే తెలుస్తూన్నాయి! వాళ్ళల్లో మానవత్వం మేల్కొంటోంది!...విశాలం!... నీకు దేముడిమీద పిచ్చినమ్మకముందిగా!... ఆ దేవుణ్ణి ఒక్కటే కోరుకో-మన ఆ రత్నాలలో మానవత్వపు వెలుగు తరిగిపోకుండా చేయమని"

విశాలం ఒడిలోని పసివాడు కేరింతవేసి, బోసినోటితో ఒక్క నవ్వు నవ్వాడు, ఎందుకో!...విశాలం నవ్వింది! ... ఆయన కూడా నవ్వాడు! ★

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0; 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P.O Rajdhanwar (H Bagh)